ఆంధ్రజ్యోతి ప్రవాస

# మహాత్మాగాంధీకి ఎన్నారైల ఘన నివాళి




**డల్లాస్:** జాతిపిత మహాత్మాగాంధీ 71వ వర్ధంతి సందరర్భంగా ఇర్వింగ్‌లోని గాంధీ మెమోరియల్ ప్లాజాలో ఆయన విగ్రహానికి పలువురు ప్రవాసులు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ మెమోరియల్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ.. గాంధీ ఉద్బోధించిన సత్యం, అహింస సిద్దాంతాలను ఎప్పటికీ మరచిపోకూడదని, ఈ సిద్ధాంతాలు ప్రపంచవ్యాప్తంగా ఎందరికో స్ఫూర్తినిచ్చాయని చెప్పారు. అమెరికాలో నల్లజాతీయుల హక్కుల కోసం పోరాడిన మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌కు కూడా గాంధీ సిద్ధాంతాలే ప్రేరణ అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎంఎన్‌టీ కార్యదర్శి రావు కాల్వల, ట్రజెరర్ అభిజిత్ రాయ్‌కర్, బోర్డు సభ్యులు, పలువురు ప్రవాసులు పాల్గొన్నారు.